హాజరైన కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులు

ఆగస్టు 15వరకు భూ భారతి దరఖాస్తుల పరిష్కారం

- రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామ కృష్ణా రావు

పెద్దపల్లి, జూన్ 24: భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15వరకు పరిష్కరమయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై మంగళవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు అరుణ శ్రీ, వేణు హాజరయ్యారు. వన మ హోత్సవం , ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై సీఎస్ జిల్లా అధికారులకు సూచనలు చేశారు. అటవీ ప్రాంతంలో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను పెద్ద ఎత్తున బ్లాక్ ప్లాంటేషన్ పెంచాలన్నారు. జిల్లాలకు కేటాయించిన వన మహోత్సవం టార్గెట్‌ను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వీసీలో కలెక్టర్, అదనపు కలెక్టర్లతో పాటు పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు గంగయ్య, సురేశ్, డీఏవో దోమ ఆదిరెడ్డి, డీఎఫ్‌వో శివయ్య, డీఆర్‌డీవో ఎం కాళిందిని, డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి, జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్మోహన్ రెడ్డి, హౌసింగ్ పీడీ రాజేశ్వర్ రావు, అధికారులు ఉన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

జూలపల్లి : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, జూన్24: ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. ప్రజాపాలనలో భాగంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌కే గార్డెన్‌లో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెద్దపల్లి మండలంలో నూతనంగా 1203 రేషన్ కార్డులు మంజూరైనట్లు తెలిపారు. వారం దరకీ రేషన్ కార్డులు అందజేశామన్నారు. అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు వస్తుందని చెప్పారు. కార్యక్రమంలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, పెద్దపల్లి తహసీల్దార్ రాజయ్య, నాయకులు బండారి రామ్మూర్తి, నూగిళ్ల మల్లయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జూలపల్లి, జూన్ 24 : వెంకట్రావ్‌పల్లి, వడ్కాపూర్‌లో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, సామాజిక భవన నిర్మాణ పనులకు ప్రభుత్వం రూ.కోటి నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేశారు. లబ్ధిదారులు పనులు వేగవంతం చేసి దశల వారీగా బిల్లులు పొందాలని పేర్కొన్నారు. వడ్కాపూర్‌లోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 'రైతు భరోసా' పథకంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి వీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దోమ ఆదిరెడ్డి, తహసీల్దార్ స్వర్ణ, ఎంపీడీవో పద్మజ, ఏఎంసీ చైర్మన్ గండు సంజీవ్, ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్‌రావు, ఏవో ప్రత్యూష, మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దారబోయిన నరసింహం తదితరులు పాల్గొన్నారు.

డబుల్ 'ట్రబుల్'

- బీఆర్ఎస్ పాలనలో రూ. 32 కోట్లు మంజూరు..
- ఏడాదిన్నరైనా పూర్తికాని రోడ్డు విస్తరణ పనులు
- మొక్కుబడిగా కొన సాగుతున్న పనులు
- ప్రయాణికుల తిప్పలు..

జూలపల్లిలో చేపట్టిన డబుల్ రోడ్డు విస్తరణ పనులు

జూలపల్లి, జూన్ 24 : మండల ప్రజల చిరకాల వాంఛ సకాలంలో నెరవేరేలా కనిపించడం లేదు. ఏండ్ల తరబడి ఎదురు చూసిన ప్రజల కల సాకారమవుతుందని అనుకున్నారు. కానీ డబుల్ రోడ్డు నిర్మాణం నత్తనడక సాగుతుండడంతో కల మరింత దూరమవుతున్నది.ఏడాదిన్నర నుంచి రోడ్డు పనులు నిర్మాణ దశలో కునుకు తీస్తున్నాయి. జూలపల్లి-పెద్దపల్లి మధ్య డబుల్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయించడంలో ఇంజినీరింగ్ అధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఆగుతూ, సాగుతూ పనులు కొనసాగుతుండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బీఆర్ఎస్ హయాంలో లోకపేట-కాచాపూర్ దాకా ప్లాన్ 2023-2024 ఆర్థిక సంవత్సరం లో ఐదు కిలో మీటర్ల రహదారికి రూ. 12 కోట్లు, కాచాపూర్-జూలపల్లి మధ్య ఏడు కిలో మీటర్లకు రూ. 19.80 లక్షల నిధులు మంజూరు చేసింది. సదరు కాంట్రాక్టర్ ఏడాదిన్నర క్రితం డబుల్ రోడ్డు నిర్మాణ పనులు మొదలు పెట్టారు. అప్పటి నుంచి ఇప్పటి దాకా పనుల్లో వేగం లేక పూర్తికాకపోవడంతో వాహనదారులు తిప్పలు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో పెద్ద పెద్ద రాళ్ల మొరం వాడుతున్నారు. పాత రోడ్డుపై తారు పూర్తిగా తొలగించక మొక్కుబడి పనులు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.నిర్మాణ దశలో నాసి రకం పనులు చేపడితే ఎన్నాళ్లు రోడ్డు బాగుంటుందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. త్వరితగతిన పాత కల్వర్టులు తొలగించి కొత్తగా నిర్మించకపోవడంతో ఇరుకుగా మారి ఎదురెదురుగా వచ్చే వాహనదారులు అవస్థలు పడుతున్నారు. గుంతలు, కంకర తేలిన రోడ్డుపై వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్మాణ పనులపై శ్రద్ధ తీసుకుని పూర్తి చేయించాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

గోదావరిఖని, జూన్ 25: చత్తీస్‌ఘడ్ కర్రె గుట్టలో కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సీపీఐ నగర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మవోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నట్లుగా కర్రె గుట్ట ఆదివాసి ప్రజలను కేంద్రం మరణ హోమం సృష్టించి వేలాది మంది ఆదివాసి గిరిజన ప్రజలను చంపుతుందని, వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలన్నారు. లేకుంటే వామపక్ష పార్టీలతో ఢిల్లీ ముట్టడికి పిలుపు నిస్తామన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గోసిక మోహన్, కనకరాజ్, మల్లయ్య, సూర్య, రమేశ్‌కుమార్, మల్లేశ్, గౌస్, చంద్రయ్య, తిరుపతి, అబ్దుల్ కరీం, జైపాల్‌రెడ్డి, జగన్, రాజయ్య, జీవన్, తదితరులు ఉన్నారు.

పేదలకు సేవ చేయడం మహాభాగ్యం

కమాన్‌పూర్,జూన్ 24: పేదలకు సేవ చేయడమే మహాభాగ్యమని కమాన్‌పూర్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అన్నారు. కమాన్‌పూర్‌లోని అంగడి బజార్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఎస్ఐ కొట్టే ప్రసాద్, ఎంపీడీవో గంగాల లలిత ప్రారంభించారు. ఈ వైద్య శిబిరానికి కోలేటి మారుతి రూ. 10 వేలు వితరణ చేశారు. లయన్ మచ్చగిరి రాము భోజనాలు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యుడు డాక్టర్ పీ విజయకుమార్ రూ. 6600 సాయం అందించారు. వైద్యులు 120 మందికి పరీక్షలు చేశారు. ఆపరేషన్ అవసరమైన వారిని రేకుర్తి కంటి దవాఖానకు బస్సు ద్వారా తరలించారు. ఈ సందర్భంగా రామకృష్ణా రెడ్డి మాట్లాడారు. మండల ప్రజలకు సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ శిబిరానికి సహకారం అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో లయన్ సభ్యులు ఇనగంటి భాస్కర రావు, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, నూక రమేశ్, పీ విజయ, అంజయ్య పటేల్, చెప్పాల సమ్మయ్య, ఆలవేన లక్ష్మి రాజం, బొజ్జ సాగర్, నారగోని సతీశ్ గౌడ్, జంగేపల్లి సతీశ్, రెబల్ రాజ్ కుమార్, చొప్పరి సంతోశ్, కొమ్ము శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

మంథనిలో దొంగల బీభత్సం

- తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

దొంగలు పగులగొట్టిన బీరువా

మంథని, జూన్ 24: మంథనిలో దొంగలు బీభత్సం సృష్టిస్తున్నారు. కొద్ది రోజులుగా మంథని పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో వరుస దొంగతనాలు జరగడంతో ప్రజలు భయాందోళనకు గురువుతున్నారు. వారం క్రితం మంథని మండలం ధర్మారం గ్రామంలో ఇంట్లో నిద్రిస్తున్న వృద్ధురాలి ఛాతిపై కాలుపెట్టి మూడు తులాల పుస్తెల తాడు చోరీ చేసిన ఘటన మరవక ముందే పట్టణంలో సోమవారం అర్ధరాత్రి ఓ ఇంట్లో చోరీ జరిగింది. పట్టణంలోని దొంతులవాడకు చెందిన ఇల్లెందుల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ఇంట్లో దొంగలు చొరబడ్డారు. వెంకటేశ్వర్లు కుటుంబంతో కలిసి హైదరాబాద్‌లోవెళ్లగ గత రెండు రోజులుగా ఇంటికి తాళం వేసి ఉంటుంది. ఇంటికి తాళం వేసి ఉన్న విషయాన్ని గుర్తించిన దుండగలు సోమవారం అర్ధరాత్రి దొంగతనానికి పాల్పడ్డారు. వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం తెల్లవారుజామున 2 గంటల ప్రాంతంలో ఇంటికి రాగా ఇంట్లో లైట్లు వెలుగుతుండటంతో పాటు తలుపులు ఓపెన్ చేసి ఉండటాన్ని గమనించి దొంగతనం గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. మంగళవారం ఉదయం సైతం డాగ్ స్క్వాడ్‌తో క్లూస్‌ను సేకరించారు. కాగా బిరువాలో ఉన్న రూ. 25వేల నగదు, దాదాపు కిలోకు పైగా ఉన్న వెండి విగ్రహాలు, ల్యాబ్ టాప్, ట్యాబ్‌తో పాటు మరికొన్ని విలువైన వస్తువులు దొంగలు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. పట్టణంలో దొంగల భయం రోజు రోజుకు ఎక్కువ అవుతుండటంతో పని నిమిత్తం ఇంటిని వదిలి వెళ్లేందుకు ప్రజలు జంకుతున్నారు. వరుస చోరీలు జరుగుతున్నా పోలీసులు దొంగలను పట్టుకునే విషయంలో విఫలమవుతున్నారంటూ ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

గోదావరిఖని/కోల్‌సిటీ, జూన్ 25: చత్తీస్‌గఢ్ కర్రె గుట్టలో కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన సీపీఐ నగర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మవోయిస్టులతో సంబంధాలు కలిగి ఉన్నట్లుగా కర్రె గుట్ట ఆదివాసీపై కేంద్రం మారణ హోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను చంపుతున్నదని, వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. లేకుం టే వామపక్ష పార్టీలతో ఢిల్లీ ముట్టడికి పిలుపు నిస్తామన్నారు. ఇక్కడ ఏఐటీయూసీ ఉప ప్రధానకార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, నాయకులు గోసిక మోహన్, కనకరాజ్, మల్లయ్య, సూర్య, రమేశ్‌కుమార్, మల్లేశ్, గౌస్, చంద్రయ్య, తిరుపతి, అబ్దుల్ కరీం, జైపాల్‌రెడ్డి, జగన్, రాజయ్య, జీవన్, తదితరులు ఉన్నారు.

ప్రాథమిక పాఠశాలను ప్రారంభించండి

వివరాలు తెలుసుకుంటున్న డీఈవో మాధవి

సుల్తానాబాద్‌రూరల్,జూన్ 24:మూతబడిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం నుంచి ప్రారంభించాలని జిల్లా విద్యాధికారి మాధవి అధికారులను ఆదేశించాంచారు. మండలంలోని మంచరామి గ్రామంలోని సర్కారు బడిని మంగళవారం డీఈవో సందర్శించారు. పాఠశాలలో చేపట్టిన పారిశుధ్య పనులను పరిశీలించారు. స్కూల్ భవనంపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సూచించారు. బడిని తిరిగి ప్రారంభిస్తున్నామని, తప్పనిసరిగా పిల్లలను సర్కారు బడికి పంప్పించాలని తల్లిదండ్రులు, గ్రామస్తులను కోరారు. పాఠశాలలో చిన్నచిన్న మరమ్మతులు చేయించుకునే వరకు బడికి వచ్చిన పిల్లలను ప్రక్కన ఉన్న అంగన్ వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసి విద్యను బోధించాలని ఎంఈవో రాజయ్యను ఆదేశించారు. ప్రస్తుతానికి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేస్తామన్నారు. త్వరలోనే విద్యార్థుల సంఖ్యను బట్టి మరో ఉపాధ్యాయుడిని నియమిస్తామని స్పష్టం చేశారు. ఆమె వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేశ్, అంగన్ వాడీ టీచర్ అనిత, గ్రామస్తులు ఉన్నారు.

స్థాయికి మించి చికిత్స చేయొద్దు: డీఎంహెచ్‌వో

పెద్దపల్లి, జూన్24: ఆర్ఎంపీలు స్థాయి మించి చికిత్స చేయొద్దని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని గ్రామీణ ప్రథమ చికిత్స (ఆర్ఎంపీ) కేంద్ర నిర్వాహకులతో సీజనల్ వ్యాధుల నివారణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక చికిత్స అందించాలని, ఇంజక్షన్, ఐవీ ఫ్లూయిడ్స్ పెట్టకూడదని స్పష్టం చేశారు. టైఫాయిడ్, జాండిస్, డయేరియా, డెంగ్యూ జ్వరం కేసులను గుర్తిస్తే వైద్యశాఖకు తెలియజేయాలన్నారు. గర్భ స్రావం కోసం ఆర్ఎంపీలు టాబ్లెట్స్ ఎవరికి ఇవ్వవద్దనన్నారు. బయో వ్యర్థాలను మున్సిపాలిటీ లేదా గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాల్వశ్రీరాంపూర్, జూన్24: కాల్వశ్రీరాంపూర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో పని చేసేందుకు అసిస్టెంట్ కుక్‌లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంఈవో మహేశ్ తెలిపారు. కాంటాక్ట్ ప్రాతిపదికన పని చేసేందుకు (జనరల్ మహిళ-1, బీసీఏ మహిళ-1) ఈనెల 26లోగా కేజీబీవీలో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కాల్వశ్రీరాంపూర్ నివాసులై ఉండి 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 ఏళ్లు నిండిన మహిళలు, ఆధార్, కులం, నివాస ధ్రువీకరణ, విద్యార్హత సర్టిఫికెట్ జతచేసి దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న హాస్టల్, రెసిడెన్షియల్ పాఠశాలలో పని చేసిన అనుభవం గల వారికి ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.

పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

జ్యోతినగర్, జూన్ 24: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని రామగుండం నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి పేర్కొన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని అన్నపూర్ణకాలనీ, మేడిపల్లి సెంటర్‌లలో సామాజిక, ప్రజా మరుగుదొడ్లు పరిశీలన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనంతరం శ్రీజ్యోతి, శ్రీ సరస్వతి, వెన్నెల మహిళా సమాఖ్యలు, రామగుండం పట్టణ సమాఖ్య సమావేశాలు నిర్వహించారు. అన్నపూర్ణకాలనీ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, ఎఫ్‌సీఐ క్రాస్ రోడ్‌లోని మహిళా భవన్‌లో జరిగిన వేర్వేరు సమావేశాల్లో డిప్యూటీ కమిషనర్ వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపడుతున్న కార్యకలపాలను వివరించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిరణ్, మెప్మా టీఎంసీ మౌనిక, సీవో శ్వేత, ఆర్‌పీలు, ఓబీలు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

పాలకుర్తి, జూన్24: గన్‌శ్యాందాస్‌నగర్ యూనివర్సల్ పాఠశాలలో మంగళవారం బసంత్‌నగర్ ఎస్.ఐ. స్వామి ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు గ్రామాల్లో యాంటీ డ్రగ్స్ సోల్జర్లుగా మారి గంజాయి, మత్తు పదార్థాలు అమ్ముతున్న వారి సమాచారం పోలీసులకు అందించాలన్నారు. ఇందుకు సంబంధించిన జాతీయ టోల్‌ఫ్రీనంబర్ 14446, రాష్ట్ర టోల్‌ఫ్రీనంబర్ 1908లను వినియోగించుకోవాలన్నారు. సమాచారం ఇచ్చినవారి వివరాలుగోప్యంగా ఉంచుతామని చెప్పారు. డ్రగ్స్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా స్లోగన్స్ పోటీలు నిర్వహించి, ఉత్తమ స్లోగన్ రాసిన విద్యార్థికి బహుమతి అందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఇస్మాయిల్, బసంత్‌నగర్ పోలీసులు పాల్గొన్నారు.

కళ్లు సజీవం

జ్యోతినగర్, జూన్ 24: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు చిలుముల గట్టయ్య మృతిచెందగా, అతని నేత్రాను కుటుంబ సభ్యులు దానం చేశారు. ఎన్టీపీసీ నర్రశాలపల్లికి చెందిన గట్టయ్య సోమవారం అపస్మారస్థితిలో ఉండగా గోదావరిఖని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అప్పటికే అతను మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ ప్రదీప్, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధుల సూచనతో ఈదునూరి రవి మృతుడి కుటుంబసభ్యులకు అవగాహన కల్పించారు. స్పందించిన మృతుని భార్య లక్ష్మీ, కొడుకు నరసింహరాజు, కూతురు, కొడలు సౌమ్య-అనిల్‌కుమార్, కూతురు ఇందు ముందుకు రావడంతో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంకు సిబ్బంది నేత్రాలను సేకరించారు. విషాదంలో కూడా నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావాణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి లింగమూర్తి తదితరులు అభినందించారు. గట్టయ్య అకాల మృతిపట్ల వారు ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

లేబర్ కోడ్స్‌పై అవగాహన పెంచుకోవాలి

యైటింక్లయిన్ కాలనీ, జూన్ 24 : సంక్షేమాధికారులు నూతన లేబర్ కోడ్స్‌పై అవగాహన పెంచుకోవాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం సుంకర మధుసూధన్‌రావు సూచించారు. మంగళవారం ఆర్జీ-2 ఏరియాలో నిమ్ అతిథి గృహంలో రామగుండం రీజియన్ పరిధిలోని సంక్షేమాధికారులకు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న నూతన లేబర్ కోడ్స్ శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. యాజమాన్యం కార్మికుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతుందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని యాజమాన్యం కల్పిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, కార్మికుల విధి నిర్వహణ తదితర అంశాలపై అనుసరించాల్సిన లేబర్ కోడ్స్‌పై పట్టు సాధించుకోవాలని సూచించారు. లేబర్ కోడ్ అమలులో ఏ చిన్న పొరపాటు జరిగినా ఉద్యోగులకు, సంస్థకు నష్టం వాటిల్లుతుందన్నారు. కార్యక్రమంలో కార్పోరేట్ ఏజీఎం రాజేంద్రప్రసాద్, డీజీఎంలు అరవిందరావు, ఎస్. రమేష్, కిరణ్ కుమార్, అనిల్ కుమార్, సింటార్స్ డీజీఎం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, KAVITA KHINCHI W/o.KISHAN LAL NAVRIYA R/o.Q.No.D-7/25, PTS, NTPC Jyothinagar, Ramagundam mandal, Peddapalli district, TG. I have changed my name from KAVITA NAVRIYA to KAVITA KHINCHI.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మద్యం మత్తులో యువకుడి ఆత్మహత్య

సతీశ్(ఫైల్)

ధర్మారం జూన్ 24: మండలం దొంగతుర్తిలోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి దగ్గర భూతగడ్డ సతీశ్ (36) మద్యం మత్తులో మైకంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దపల్లికి కేంద్రానికి చెందిన సతీశ్‌కు భార్య శ్రీలత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సతీష్ కొంతకాలం పాటు పెద్దపల్లిలోని ఓ గ్యాస్ ఏజెన్సీలో డెలివరీ బాయ్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు .ఈ క్రమంలో మద్యానికి బానిస అయ్యాడు. ఈనెల 20న సతీశ్ దొంగతుర్తి గ్రామానికి వచ్చి గ్రామ శివారులోని శ్రీ వేంకటేశ్వర స్వామి గుడి వద్దకు చేరుకున్నాడు. మద్యం మత్తులో కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్ ద్వారా వీడియో కాల్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు డబ్బా వారికి చూపించాడు. వీడియో కాల్ చేస్తూనే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం తెలుసుకున్న సతీష్ కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానకు అదే రోజు తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి సోమవారం రాత్రి చనిపోయాడు.సతీశ్ మృతదేహాన్ని హైదరాబాద్ నుంచికరీంనగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించి అక్కడే శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు మేరకు కేసు నమోదు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సమ్మె నోటీసు అందజేత

రామగిరి, జూన్ 24: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జూలై 9న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించి మంగళవారం ఐఎఫ్‌టీయూ నాయకులు కొత్తగూడెంలో సింగరేణి పర్సనల్ జీఎం కవితా నాయుడుకు సమ్మె నోటీసు అందజేశారు. వందేళ్లుగా కార్మిక వర్గం కొట్లాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా తీసుకరావడాన్ని నిరసిస్తూ 12 గంటల పని విధానం అమలుకు కుట్రలు చేస్తున్న చర్యలను తిప్పికొట్టడానికి సమ్మె చేపడుతున్నట్లు ఐఎఫ్‌టీయూ నాయకులు బ్రహ్మానందం, ఏ.వెంకన్న, ఎన్.సంజీవ్, లచ్చన్న తెలిపారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు కూడా సమ్మెకు సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు.

నియామకం

జ్యోతినగర్, జూన్ 24: బీజేపీ పర్యావరణ పరిరక్షణ ఎన్టీపీసీ (రామగుండం) మండల కన్వీనర్‌గా చిలువేరి ఆంజనేయులు, , కో కన్వీనర్‌గా కుడుముల సంజీవ్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం బీజేపీ జిల్లా పర్యావరణ పరిరక్షణ జిల్లా కన్వీనర్ జంగ చక్రధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. భవిష్యత్‌లో చేపట్టనున్న పర్యావరణ పరిరక్షణ కోసం క్రియాశీలకంగా తమ బాధ్యతలను నిర్వర్తించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో శాప్‌లో తప్పిదం

యైటింక్లయిన్ కాలనీ ,జూన్ 24 : సింగరేణి సంక్షేమాధికారుల తప్పిదం వల్ల ఓ ఉద్యోగి కులం పేరు శాప్‌లో తప్పుగా నమోదు అయిందని దీన్ని సవరించాలని నాలుగేండ్లుగా తిరుగుతున్న స్పందించకపోవడం అన్యాయమని ఏఐటీయూసీ కేంద్ర కమిటీ సభ్యుడు రాజరత్నం ఆరోపించారు. మంగళవారం యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీ రవీంద్రకుమార్ వకీలుపల్లి గనిలో ట్రామర్‌గా పని చేస్తున్నాడు. ఇతను 1988లో సింగరేణిలో ఉద్యోగంలో చేరడాని గుర్తు చేశారు. ఆనాడు ఆయన కులం పేరు నేతకాని ఎస్సీ అని ఈపీఆర్ నమోదై ఉందని గుర్తు చేశారు. కానీ అధికారుల తప్పిదం వల్ల శాప్‌లో ఎస్సీ మాదిగ నమోదైందని, దీన్ని సవరించాలని నాలుగేండ్లుగా అధికారుల చూట్టు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. కార్మికుల సంక్షేమమే